క్లుప్తంగా

నేడు ఎచ్చెర్ల అసిరితల్లి అమ్మవారి ఉత్సవం


అసిరితల్లి అమ్మవారు

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల గ్రామ దేవత అసిరితల్లి ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. ఈ నెల 20వ తేదీ నుంచి ప్రారంభమైన పండగ సందడి బుధవారంతో ముగియనుంది. అయితే ప్రధాన ఘట్టమైన ఉత్సవం మంగళవారం జరగనుంది. అమ్మవారి ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించారు.

శివుని విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే


విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

లావేరు: నేతేరు గ్రామంలోని శ్మశాన వాటిక వద్ద లక్ష్మీపురం పంచాయతీ ఉప సర్పంచ్ అలుపున కోటేశ్వరరావు, కనకమహాలక్ష్మి దంపతులు సొంత నిధులతో శివుని విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. దీన్ని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ సోమవారం ఆవిష్కరించారు. జెడ్పీటీసీ సభ్యుడు మీసాల సీతన్నాయుడు, లక్ష్మీపురం సర్పంచ్ కొల్లి ఎల్లమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు కొల్లి ఈశ్వరరావురెడ్డి, కాగితాల కృష్ణారెడ్డి, చాట్ల రమణ, అలుపున రామప్పుడు, దండా హరీష్ పాల్గొన్నారు.

21 మంది రక్తదానం


రక్తదానం చేస్తున్న విద్యార్థులు

ఎచ్చెర్ల క్యాంపస్: చిలకపాలెంలోని గణేష్ పారిశ్రామిక శిక్షణ సంస్థలో సోమవారం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 21 మంది ఐటీఐ విద్యార్థులు రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. వీరికి రెడ్ క్రాస్ సంస్థ ధ్రువీకరణ పత్రాలు అందజేసింది. అనంతరం రక్తదాన ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శిక్షణ సంస్థ ప్రతినిధులు అప్పలరాజు, గోవిందరావు, రెడ్ క్రాస్ ప్రతినిధులు చైతన్య కుమార్, సత్యనారాయణ, ప్రిన్సిపాల్ గజపతిరావు పాల్గొన్నారు.

నాలుగేళ్ల పాలన దేశానికే ఆదర్శం


అంధవరపు సూరిబాబు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ నాలుగేళ్ల పాలన దేశానికే ఆదర్శమని కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు సోమవారం ఓ ప్రకటనలో అన్నారు. అర్హతే ప్రామాణికంగా.. వివక్షతకు తావులేకుండా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తున్నట్టు పేర్కొన్నారు. 98 శాతం హామీలను అమలుచేసి ఎన్నికల మేనిఫెస్టోకి సరికొత్త నిర్వచనాన్ని నిరూపించిన తొలి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ప్రజల ఆశీర్వాదంతో 2019 మే 30న ఏపీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసి నాలుగేళ్లలో భారతదేశంలోనే ఓ గొప్ప ముఖ్యమంత్రిగా పేరుతెచ్చుకున్నారన్నారు. ఇంతటి గొప్పపాలన అందిస్తున్న జగనన్నను విమర్శించే హక్కు ప్రతిపక్షాలకు లేదన్నారు.

లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం రేపు

గార: బూరవెల్లి లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం మంగళవారం వైభవంగా నిర్వహించనున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. జూన్ నాలుగో తేదీ నుంచి పాంచాహ్నిక దీక్షతో కల్యాణోత్సవం నిర్వహిస్తామన్నారు. ఆలయ ప్రధానార్చకులు ఆరవెల్లి సీతారామస్వామి సోదరుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

ఆయిల్‌ఫామ్ సాగుపై అవగాహన

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): శ్రీకాకుళం, ఎచ్చెర్ల, ఆమదాలవలస మండలాలకు చెందిన ఆర్‌బీకే సిబ్బందికి ఆయిల్‌ఫామ్ పంటలపై సోమవారం స్థానిక జేడీ కార్యాలయంలో అవగాహన సదస్సు జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డీహెచ్‌ఓ ఆర్.వి.వి.ప్రసాదరావు మాట్లాడుతూ.. ఆర్‌బీకే ద్వారా నీటి వనరులు ఉన్న రైతులు ఆయిల్‌ఫామ్ పంటలు వేసేందుకు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో ఏడీఏ బగ్గు రజనీ, డీఎం కె.శ్రీధర్ ఉన్నారు.

రిలే నిరాహార దీక్షలో ఉద్యోగులు

రణస్థలం: సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధ్యక్షుడు నారాయణరావు కోరారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఏపీ ఉద్యోగుల సంఘ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్గనైజర్ సంతోష్‌కుమార్, సెక్రటరీ ఆర్.వెంకట్రావు పాల్గొన్నారు.

టీడీపీకి సమాధి కట్టడం తథ్యం

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్
- చంద్రబాబు వ్యాఖ్యలకు నిరసనగా బైక్ ర్యాలీలు


రణస్థలం: బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే కిరణ్‌కుమార్


జి.సిగడాం: బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు


ఎచ్చెర్ల క్యాంపస్: జాతీయ రహదారిపై వైఎస్సార్‌సీపీ శ్రేణుల ర్యాలీ


లావేరు: సుభద్రాపురంలో ర్యాలీ చేస్తున్న దృశ్యం

రణస్థలం: అమరావతిలో పేదలకు ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాలను శ్మాశన వాటికతో పోల్చిన చంద్రబాబు అండ్ టీడీపీకి 2024లో ప్రజలు అదే శ్మాశాన వాటికలో సమాధి చేయడం తథ్యమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. చంద్రబాబు వ్యాఖ్యలకు నిరసనగా మండల కేంద్రంలోని రణస్థలం నుంచి కోష్ట వరకు భారీ బైక్ ర్యాలీని సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమరావతిలో రాజధాని పేరుతో చంద్రబాబు టీడీపీ పెద్దలకు తక్కువ ధరలకు భూముల ధారాదత్తం చేస్తే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 51 వేల మంది పేద కుటుంబాలకు ఇళ్ల స్థలాలు ఉచితంగా అందించి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. 2014లో చంద్రబాబు 650 హామీలిచ్చి అన్నీ గాలికి వదిలేశారన్నారు. అటువంటి అల్ ఫ్రీ చంద్రబాబును ప్రజలెవరు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. పక్క రాష్ట్రాల పథకాలు కాపీ కొట్టి మహానాడులో కొత్త పథకాలుగా ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, మండల నాయకులు లంకలపల్లి ప్రసాద్, మహంతి పెదరామినాయుడు, మైలపల్లి కామరాజు, గొర్లె తిరుపతినాయుడు, కిల్లారి రమణ, సర్పంచ్, ఎంపీటీసీల సంఘ అధ్యక్షులు రెడ్డి విశ్వేశ్వరరావు, మహంతి చినరామినాయుడు, మహిళా అధ్యక్షురాలు గురాన మానస, పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జి.సిగడాం: చంద్రబాబు వ్యాఖ్యలకు నిరసనగా మండల నాయకులు బైక్ ర్యాలీ చేపట్టారు. మండల కేంద్రం జి.సిగడాం నుంచి వెంకయ్యపేట, ఎందువపేట, జగన్నాథవలస, జాడ వరకు బైక్ ర్యాలీ చేశారు. నాయకులు మాట్లాడుతూ.. చంద్రబాబు వ్యాఖ్యలు అతని దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, మండల పార్టీ అధ్యక్షుడు బూరాడ వెంకటరమణ, వ్యవసాయసలహా మండలి చైర్మన్ మక్క వెంకటిసాయి, సెంట్రల్ బ్యాంకు మాజీ డైరెక్టర్ తిరుమరెడ్డి గౌరీశంకరరావు, పీఏసీఎస్ చైర్మన్ ఏర్నేన ప్రకాశరావు, పల్లేటి సన్యాసిరావు, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, వైస్ ఎంపీపీ తోలేటి వెంకటరావు, మండల ఎస్సీ సెల్ కన్వీనర్ మామిడి బలరాం, వైఎస్సార్‌సీపీ నాయకులు కంది సాయికిరణ్, బాలి అప్పలసూరి, దకర సురేష్‌కుమార్, మురళీ, వాన వెంకటరమణ, టంకాల సత్యనారాయణ, బూటు అప్పారావు, నల్లి తవిటినాయుడు, సర్పంచులు చిత్తిరి మోహన్, బుదారి లక్ష్మణరావు, భూపతి సురేషకుమార్, బొల్లా జనార్దనరావు, ముద్దాడ గౌరీ, చందక సతీష్ పాల్గొన్నారు.

ఎచ్చెర్ల క్యాంపస్: టీడీపీ అధినేత చంద్రబాబు పేద ప్రజలు ద్రోహి అని ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. పేదల ఇళ్ల స్థలాలపై అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించగా.. అధిక సంఖ్యలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అల్లినగరం కూడలి నుంచి కుశాలపురం బైపాస్ కూడలి వరకు బైక్‌ర్యాలీ సాగింది. కుశాలపురం కూడలిలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు మాడుగుల మురళీధర్ బాబా, బగ్గు రాజారావు, నక్క కృష్ణమూర్తి, బొడ్డేపల్లి సుధాకర్, మూగి శ్రీరాములు పాల్గొన్నారు.

లావేరు: పేదలకు ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాలను సమాధితో పోల్చిన టీడీపీ అధినేత చంద్రబాబు వైఖరిని నిరసిస్తూ మండల పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు. సుభద్రాపురం నుంచి బుడుమూరు గ్రామం వరకూ ర్యాలీ సాగింది. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు గొర్లె అప్పలనాయుడు, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు షేక్‌చాన్‌బాషా, జేసీఎస్ కన్వీనర్ మీసాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లకు ప్రత్యేక గౌరవం


గార: ఆరంగి పుష్పలతను సేవారత్న అవార్డుతో సత్కరిస్తున్న దృశ్యం


జి.సిగడాం: వలంటీర్లను సత్కరిస్తున్న నాయకులు


శ్రీకాకుళం పీఎన్ కాలనీ: వలంటీర్లను సన్మానిస్తున్న సంతోష్


ఎచ్చెర్ల క్యాంపస్: వలంటీర్లతో ఎంపీపీ చిరంజీవి తదితరులు


శ్రీకాకుళం: వలంటీర్లను సన్మానిస్తున్న దృశ్యం

గార: వలంటీర్లకు ప్రజల్లో ప్రత్యేక గౌరవం ఉందని, ప్రభుత్వానికి మంచి పేరు తెస్తున్నారని ఎంపీపీ గొండు రఘురామ్ అన్నారు. నిజామాబాద్ సచివాలయంలో తూలుగు, సతివాడ, కొత్తూరు సైరిగాం, నిజామాబాద్ వలంటీర్లను సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు అందజేయడంలో వలంటీర్లు విశేష కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు యాళ్ల నారాయణమూర్తి, కొయ్యాన నాగభూషణం, గంగు పద్మావతి, ఎ.ప్రమీల, పెదలావు శ్రీరాములు, గంగు రామారావు, ఆరంగి సూర్య పాల్గొన్నారు.

జి.సిగడాం: వలంటీర్ల సేవలు అభినందనీయమని మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, మండల జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ అన్నారు. జి.సిగడాం గ్రామ సచివాలయంలో వలంటీర్లను సత్కరించి మాట్లాడారు. సర్పంచ్ ముద్దాడ ఈశ్వరమ్మ, ఎంపీటీసీ సభ్యులు కీర్తి తవుడమ్మ, నాయకులు ముద్దాడ గౌరీ, మహాదాస్యం నారాయణరావు, కీర్తి సత్యం, పిన్నింటి రామినాయుడు, నాయన సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ప్రభుత్వానికి, ప్రజలకు వలంటీర్లే వారధులని వైఎస్సార్‌సీపీ నాయకుడు అంధవరపు సంతోష్ అన్నారు. శ్రీకాకుళం నగరంలో 1, 2 డివిజన్లు గుజరాతీపేట, చౌదరి సత్యన్నారాయణ కాలనీలో వలంటీర్లను సన్మానించారు. కార్యక్రమంలో టి.కామేశ్వరి, తోట తారక్, మాధవరావు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల క్యాంపస్: బుడగుట్లపాలెంలో వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ మొదలవలస చిరంజీవి వలంటీర్లను సత్కరించి ప్రశంసాపత్రాలు అందజేశారు. నాయకులు మురళీధర్‌బాబా, రాంబాబు, లక్ష్మణరావు పాల్గొన్నారు.

శ్రీకాకుళం: అర్హతే ప్రమాణికంగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరుస్తున్న వలంటీర్ల సేవలకు వెలకట్టలేమని వైఎస్సార్‌సీపీ నాయకుడు మాధవరావు అన్నారు. ఫాజుల్‌బాగ్‌పేటలోని సచివాలయంలో 45వ డివిజన్ ఇన్‌చార్జి కిల్లంశెట్టి అరుణ్ కుమార్ గుప్తా ఆధ్వర్యంలో వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. వలంటీర్లను సత్కరించి అభినందించారు. ఏవో దిలీప్ కుమార్, వీఆర్వో ప్రసాద్, సచివాలయ కన్వీనర్‌లు బి.శ్రీను, వైకుంఠరావు, సెక్రటరీ రమణ, రోజా, శ్రీనివాస్, రోహిణి పాల్గొన్నారు.

ఆలయ షెడ్డు నిర్మాణానికి రూ.5 లక్షల విరాళం


రూ.5 లక్షల చెక్కును ఈఓకు అందజేస్తున్న బరాటం కుటుంబసభ్యులు

అరసవల్లి: అరసవల్లి శ్రీసూర్యనారాయణ స్వామి ఆలయ ఆవరణలో జింకు రేకు షెడ్ నిర్మాణానికి స్థానిక నగరంలోని చిన్నబరాటం వీధికి చెందిన ప్రముఖ న్యాయవాది బరాటం నాగేశ్వరరావు, మాలతి దంపతులు, వారి కుమారులు విశ్వనాథం, జోహన్ కుమార్‌లు కలిసి రూ.5 లక్షల విరాళాన్ని సమర్పించారు. ఈ మేరకు సోమవారం ఉదయం ఆలయ ఈఓ వి.హరిసూర్యప్రకాష్‌కు విరాళ చెక్కును అందజేశారు. ఆలయ అభివృద్ధి కోసం ఇలా దాతలు ముందుకు రావడం ఎంతో సంతృప్తిగా ఉందని, ఇప్పటికే ఆలయ ఆవరణలో ఎన్నో కార్యక్రమాలను దాతల ప్రోత్సాహంతోనే చేపట్టామని, ఇంకా రానురాను భక్తుల పెరుగుతున్న క్రమంలో ఇంకా చాలా సౌకర్యాలను కల్పించాల్సి ఉంటుందని ఈఓ తెలిపారు. దాతల కుటుంబ సభ్యులంతా ముందుగా ఆదిత్యున్ని దర్శించుకుని అనంతరం షెడ్ నిర్మాణ ప్రదేశాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఇప్పిలి ఫణీంద్రశర్మ, నేతేటి హరిప్రసాద్‌శర్మ, వేదపండితులు పార్థసారధి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

ఈశ్రం వెబ్ పోర్టల్‌లో కార్మికుల వివరాల నమోదు

శ్రీకాకుళం రూరల్: అసంఘటిత రంగ కార్మికుల వివరాలను ఈశ్రం వెబ్‌పోర్టల్‌లో నమోదు చేసినట్లు అసిస్టెంట్ లేబర్ అధికారి శైలేష్‌కుమార్ తెలిపారు.

రామ చెరువు పరిశీలన

ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేట పరిధిలోని రామ చెరువు నుంచి గ్రావెల్‌ను అక్రమంగా తరలించుకుపోతున్నట్టు గ్రామానికి చెందిన కొందరు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన స్పందనకు ఫిర్యాదు చేశారు. దీంతో విచారణ నిర్వహించాలని రెవెన్యూ అధికారులకు ఉన్నతాధికారులు ఆదేశించారు. ఈ మేరకు రామచెరువును రెవెన్యూ పరిశీలకురాలు మధుప్రియ, గ్రామ రెవెన్యూ అధికారి జనకచక్రవర్తి, విలేజ్ సర్వేయర్ లింగరాజు పరిశీలించారు.

ఫిర్యాదులపై స్పందించండి

శ్రీకాకుళం రూరల్: గ్రామస్థాయిలో వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని తహసీల్దార్ ఎస్.వెంకట్రావు అన్నారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం స్పందన కార్యక్రమాన్ని సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సోమవారం నిర్వహించారు.

ముగిసిన ఫుట్‌బాల్ టోర్నమెంట్

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం నగరంలోని ఆర్ అండ్‌బీ విశ్రాంతి గృహం వద్ద క్రీడా ప్రాంగణం వేదికగా సంతోషిమాత ఫుట్‌బాల్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్గీయ కొండబాబు మెమోరియల్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ సోమవారంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దక్షిణ భారత్ హిందీ ప్రచారసభ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ పట్నాయక్ మాట్లాడుతూ.. విద్యతోపాటు చదువు కూడా ముఖ్యమేనన్న విషయాన్ని విద్యార్థులు గమనించాలన్నారు. ఆదిత్య వాకర్స్ క్లబ్ గవర్నర్ పోలు మహంతి ఉమామహేశ్వరరావు, ఫ్రెండ్స్ ఆఫ్ ది ఎర్త్ వలంటరీ ఆర్గనైజేషన్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ వినీల బై పట్నాయక్, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ జగన్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

జూన్ 1న బార్ అసోసియేషన్ సమావేశం

శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశాన్ని జూన్ ఒకటో తేదీన శ్రీకాకుళంలో నిర్వహించనున్నట్టు అధ్యక్షుడు డాక్టర్ ఎన్ని సూర్యారావు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల కార్యవర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు ఆ రోజు మధ్యాహ్నం 12 గంటలకు బార్ అసోసియేషన్ భవనంలో సమావేశం ఉంటుందన్నా రు. జిల్లా కోర్టు క్యాంటీన్ పాత బకాయిలను ప్రస్తుత లీజుదారు వద్ద నుంచి వసూలు చేయడం, తదుపరి కాలానికి లీజు, కార్యాచరణపై చర్చిస్తామన్నారు. జనరేటర్ ప్రస్తుత పరిస్థితి, భవిష్యత్ నిర్వహణ గురించి, జిల్లా బార్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికలు-2023 కు సంబంధించి ధరావత్తుల లెక్కలు తదితర అంశాలపై చర్చించనున్నట్టు పేర్కొన్నారు. కార్యవర్గ సభ్యులంతా హాజరు కావాలని కోరారు.

బొడ్డేపల్లి తరహాలోనే ఇతర నాయకులను గౌరవించాలి

శ్రీకాకుళం పాతబస్టాండ్: దివంగత బొడ్డేపల్లి రాజగోపాలరావు శత జయంతి ఉత్సవాలు జరుపుకోవడం గొప్ప విషయమని కాళింగ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పొట్నూరు సూర్యం, న్యాయవాది చౌదరి లక్ష్మణరావు, సంఘ నాయకుడు ఎన్ని రమణ అన్నారు. శ్రీకాకుళంలో సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. బొడ్డేపల్లిని ప్రభుత్వం గౌరవిస్తున్న తరహాలోనే కాళింగ సామాజికవర్గంలో ఉత్తమ సేవలు అందించి ప్రజా మన్ననలుపొందిన ఇతర పెద్దలను గౌరవించాలని వారు కోరారు.

చంద్రబాబుది కపట ప్రేమ


ప్రజలకు సంక్షేమాన్ని వివరిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల క్యాంపస్: పేద ప్రజలపై చంద్రబాబు కపట ప్రేమ నటిస్తున్నారని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ విమర్శించారు. పొన్నాడ గ్రామ సచివాలయం -1 పరిధిలోని బింగిపేటలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు వివరించారు. నాలుగేళ్లలో చేకూరిన లబ్ధిని తెలియజేసి బ్రోచర్లను అందజేశారు. సమస్యలు ఏమైనా ఉన్నాయాని అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. టీడీపీ ప్రభుత్వం హయాంలో రాజధాని పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారని అన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నవరత్నాలు, జగనన్న, వైఎస్సార్ కాలనీ పథకంలో భాగంగా అర్హులందరికీ మహిళల పేరు మీద ఇళ్లు మంజూరు లక్ష్యంగా ముందుకు సాగామన్నారు. ప్రభుత్వ స్థలాలు లేని చోట ప్రైవేట్ స్థలాలు కొనుగోలు చేసి ఇళ్ల పట్టాలు అందజేశామన్నారు. పేదల సొంతింటి కల నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. మామ ఎన్టీఆర్‌కి వెన్నుపోటు పొడిచి.. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా వ్యవహరించిన చంద్రబాబు ఎప్పుడూ సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మొదలవలస చిరంజీవి, నాయకులు మురళీధర్ బాబా, మూగి శ్రీరాములు, నక్క కృష్ణమూర్తి, బొడ్డేపల్లి సుధాకర్, నేతింటి నీలం, స్థానిక సర్పంచ్ నేతింటి యమున, ఎంపీటీసీ సభ్యులు అల్లు తులసమ్మ, పప్పల రాజేశ్వరి, స్థానిక నాయకులు పప్పల వెంకటరమణ, గంగు ఎర్రన్నాయుడు, పొదిలాపు వెంకటరమణ, పొన్నాడ శేఖర్‌బాబు పాల్గొన్నారు.

నారాయణరావుకు ఎన్టీఆర్ పురస్కారం


తమ్మినేనిని సత్కరిస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: మండలంలోని సంతసీతారాంపురం గ్రామ పాఠశాలలో ఎస్‌జీటీగా పనిచేస్తున్న తమ్మినేని నారాయణరావు మాస్టార్‌కు డాక్టర్ నందమూరి తారక రామారావు పురస్కారం వరించింది. ఉపాధ్యాయ వృత్తిలో అంకిత భావంతో పనిచేసినందుకు పురస్కారానికి ఎంపికయ్యారు. విశాఖపట్నంలోని పౌర గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో అవార్డును అందుకున్నారు. దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ, విశాఖ రత్న కళాపరిషత్ సంయక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో నారాయణరావును సన్మానం చేశారు.

నీరజకు ఎన్టీఆర్ జీవన సాఫల్య పురస్కారం

శ్రీకాకుళం కల్చరల్: విశాఖలోని జిల్లా పౌరగ్రంథాలయంలో దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ, విశాఖ రత్న కళాపరిషత్ సంయక్తంగా నిర్వహించిన ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ప్రముఖ నృత్య దర్శకురాలు తిమ్మరాజు నీరజకు ఎన్టీఆర్ జీవన సాఫల్య పురస్కారంతో ఆదివారం సత్కరించారు. ఉపకార్ చారిటబుల్ ట్రస్టు అధినేత, సినిమా నిర్మాత కంచెర్ల అచ్యుతరావు, ఏపీ మూవీ ఆర్ట్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు దాడి సత్యనారాయణ, సినీ దర్శకులు దుగ్గివలస దివాకర్ యాదకుమార్, సినీ హీరో కంచెర్ల ఉపేంద్ర, జాతీయ జర్నలిస్టు సంఘ కార్యదర్శి, సింహాచల దేవస్థాన మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పి.ఎ.భాస్కర్‌రావులు నీరజను ఘనంగా సత్కరించారు.

వేసవి శిబిరాన్ని సందర్శించిన ట్రైనీ కలెక్టర్


విద్యార్థుల పాటలు వింటున్న రాఘవేంద్ర మీనా

శ్రీకాకుళం కల్చరల్: పాతశ్రీకాకుళంలోని కలెక్టర్ బంగ్లా ఎదురుగా ఉన్న చిల్డ్రన్స్ లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరాన్ని ట్రైనీ కలెక్టర్ రాఘవేంద్ర మీనా సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా శిబిరం నిర్వాహకులను అభినందించారు. చిత్రలేఖనం, పెయింటింగ్, క్రాఫ్టు, భరతనాట్యంపై ఇస్తున్న శిక్షణను పరిశీలించారు. సుమారు 150 మంది చిన్నారులు శిక్షణలో పాల్గొన్నారు. అలాగే 'సాక్షి' మీడియా గ్రూప్ ఆధ్వర్యంలో జరుగుతున్న సంగీతం క్లాసును సందర్శించి పిల్లలు పాడుతున్న పాటలు విన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఎల్.నందికేశ్వరరావు, బి.ఎం.ఎస్.పటా ప్రసాద్, టీచర్ పెంకి నాగేశ్వరరావు, దీప్తి ఉన్నారు.

చంద్రబాబువి అబద్ధపు హామీలు

- డివిజి శంకరరావు, మాజీ ఎంపీ


డి.వి.వి.శంకరరావు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): చంద్రబాబువన్నీ అబద్ధపు హామీలని మాజీ ఎంపీ డి.వి.జి.శంకరరావు అన్నారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. చంద్రబాబు మహానాడులో తీర్మానాలు చూస్తే నిజమా కల అనిపించేలా ఉన్నాయన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలను చిన్న చిన్న మార్పులు చేసి ప్రకటిస్తుంటే ఆశ్చర్యానికి గురిచేస్తోందన్నారు. ఏ పథకాలనైతే ఆచరణ సాధ్యం కావని పరిహసించారో, పేదల్ని సోమరులు చేసే విధానాలంటూ వ్యతిరేకించారో వాటినే.. జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్నే అధికారమిస్తే అమలు చేస్తామని ఆ నాయకుడు అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. జగనన్న ఇచ్చిన హామీల్లో 98 శాతానికి పైగా అమలు చేశారన్నారు. సరిగ్గా నాలుగేళ్ల క్రితం 2019 మే 30న ఆయన సీఎంగా అధికారిక సంతకం చేశారన్నారు. అక్కడి నుంచి ఈ నాలుగేళ్లు ప్రజల, రాష్ట్ర ప్రయోజనాలకు, అభివృద్ధికి ఊతమిస్తూ చేసిన సంతకాలన్నీ సుపరిపాలనకు చెరగని సంకేతాలుగా నిలిచాయన్నారు.

వాహనాల అడ్డగింత


వాహనాలను అడ్డుకుంటున్న గ్రామస్తులు

రణస్థలం: నెలివాడ కూడలి నుంచి సీహెచ్ రాజాం వరకు ఉన్న గ్రామీణ రోడ్డుపై భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుండడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని పిషిని గ్రామస్తులు తెలిపారు. భారీ వాహనాల కారణంగా విద్యుత్ వైర్లు తెగిపోయాయి. దీంతో గ్రామస్తులు సోమవారం వాహనాలను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. వికేటీ, తిరుమల లాజిస్టిక్, సీల్వర్‌మెంట్ ఫ్లైఉడ్ పరిశ్రమలకు చెందిన వాహనాల కారణంగా విద్యుత్ వైర్లు తెగిపోవడం, రోడ్లు పాడైపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమ యాజమాన్యాలు భారీ వాహనాల కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.

నేడు, రేపు నైరా హాస్టల్ వార్షికోత్సవం

శ్రీకాకుళం రూరల్: ఈ నెల 30, 31 తేదీల్లో నైరా వ్యవసాయ కళాశాల హాస్టల్ వార్షికోత్సవాన్ని నిర్వహించనున్నట్లు కళాశాల డీన్ డి.శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కళాశాల నుంచి ఇప్పటి వరకూ 1711 మంది విద్యార్థులు డిగ్రీని పొందారన్నారు. అలాగే 52 మంది ఉన్నత విద్యను పూర్తి చేసుకున్నట్లు చెప్పారు. గత ఐదేళ్లలో 101 మంది విద్యార్థు లు భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి, దేశంలోనే వివిధ వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో ఉన్నత, మేనేజ్‌మెంట్ విద్యను అభ్యసించారన్నారు. 2022 సంవత్సరంలో కళాశాల కు చెందిన విద్యార్థి కె.విక్టరాల్స్ భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి నిర్వహించిన పరీక్షల్లో ప్లాంట్ సైన్సు విభాగంలో దేశంలోనే మొదటి ర్యాంక్‌ను సాధించి న్యూఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చర్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారన్నారు.